manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 192 | మంగళవారం | 31.12.2024






# వేడుకలకు కొత్త ఆంక్షలు

- 12.30లోపు ముగించాలి
- సాంస్కృతిక కార్యక్రమాలకు పర్మిషన్ తప్పనిసరి
- డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే జైలేకే..
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**హన్మకొండ, మన చౌరాస్తా :** నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు. కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంత వాతవరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలని సీపీ సోమవారం ప్రకటనలో కోరారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు. ప్రజలు ఆర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సిగా సూచించారు. వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వాహకులు తప్పని సరిగా ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదన్నారు. అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఉండాలన్నారు. వేడుకల సమయంలో ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్ల వారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, మత్తు పదార్థాల వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ పై సీరియస్

ఇయర్ ఎండ్ వేడుకల వేళ యువకులు మద్యం తాగి నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి.., డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధిస్తారని సీపీ తెలిపారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ట్రై సిటీతో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా తనీఖీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసేలా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు అంక్షలను ఎవరైనా అతిక్రమించినట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని కమిషనర్ సూచించారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తుది ఓటరు జాబితా విడుదల

2



ప్రజావాణి దరఖాస్తులు

## పరిష్కరించాలి

- అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్

2




రాష్ట్రంలో పది మంది

## ఐపీఎస్‌ల బదిలీ

- జనగామ ఏఎస్పీగా చేతన్ నితిన్

2



బోనమెత్తిన

## ఎస్ఎస్ఏ ఉద్యోగులు

- 21వ రోజుకు చేరిన నిరసన

3

General News



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్నలతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జనగామ మండల కేంద్రంలోని వీవర్స్ కాలనీకి చెందిన ఎన్. ప్రమీల, ప్రజాపాలన (ఇందిరమ్మ ఇల్లు) లో తన పేరును చేర్చి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకున్నారు.

చౌడూరు గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన ఇనుముల నర్సయ్య, రెవెన్యూ శాఖకు సంబంధించి తమ నాన్న సాధా బైనామా ద్వారా కొనుగోలు చేసిన 100 గుంటల భూమిని తన పేరు మీదకు మార్చి, ధరణిలో ఎక్కించి, ఆన్లైన్ లో నమోదు చేసి, పాసు బుక్ ఇప్పించుట కోసం దరఖాస్తు అందజేశారు.

వెంకటాద్రిపేట గ్రామం, చిల్పూర్ మండలానికి చెందిన ఆవుల వెంకటయ్య, తన రెండున్నర ఎకరాల భూమికి పాస్ బుక్ మంజూరుకు ఆర్జీ ద్వారా కోరారు.

జనగామ జిల్లా కేంద్రంలోని శివాలయం వీధికి చెందిన చందా లక్ష్మణ్ రావు, స్టేషన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న తన ఇంటిని అనుమతి లేకుండా రికార్డులో ఇంటి పేరు మార్చిన దాని గురించి తగిన



చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

ఇక ఇటీవల జనగామలో ప్రభుత్వం తరఫున నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో స్థానిక తహసీల్దార్ నిబంధనలు పాటించలేదని క్రైసవ సంఘాల ప్రతినిధుతు పానుగంటి ప్రవీణ్, రాజ్ కుమార్, అనంద్ తదితరులు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ ఇష్టారాజ్యంగా వ్యవహరించి ప్రభుత్వ నిధులను నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఆయన తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డీఆర్‌డీఓ వసంత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఏవో రామారావు నాయక్, సీపీఓ పాపయ్య పాల్గొన్నారు.

# దివ్యాంగురాలిపై వీధికుక్కల దాడి

**జనగామ, మన చౌరాస్తా :** వీధి కుక్కలు ఓ మహిళపై తీవ్రంగా దాడి చేశారు. జనగామ పట్టణంలోని ధర్మకంచలో జరిగిన ఈ ఘటన వివరాలు స్థానిక కథనం ప్రకారం.. ధర్మకంచకు చెందిన షాడ సుజాత మానసిక దివ్యాంగురాలు. ఆమె ఎప్పటి లాగే ఇంటి ఆరు బయట కుర్చుండగా కుక్కలు దారుణంగా దాడి గాయపర్చాయి. వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు స్పందించి హుటాహుటిన జనగామ జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఇదే ప్రాంతంలో వీధి కుక్క గతంలో ఒక బాలుడిపై కూడా దాడి చేశాయి. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు తెలియజేసినా ఇప్పటి వరకు స్పందన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తగుచర్యలు తీసుకొని ప్రజలను కాపాడాలని స్థానిక నాయకుడు పానుగంటి ప్రవీణ్ అధికారులను కోరారు.





# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తుది ఓటరు జాబితా విడుదల

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ తుది ఓటరు జాబితాను ప్రచురించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాను రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మండల విద్యాధికారి కార్యాలయాలు, జిల్లా విద్యాధికారి కార్యాలయం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వద్ద పరిశీలన కోసం అందుబాటులో ఉంచామని వివరించారు. జిల్లాలో నమోదైన ఉపాధ్యాయులు తమ వివరాలను సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు.




# ఉమామహేశ్వరాలయంలో పూజలు

**జనగామ, మన చౌరాస్తా:** జనగామ జిల్లా కేంద్రం గుండ్లగడ్డ శ్రీఉమా మహేశ్వర దేవాలయంలో అమావాస్య సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ ఏడాది చివరి అమావాస్య.. సోమవారం రావడంతో సోమవతి అమావాస్య అని పిలుస్తారని అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు రామశర్మ, భక్తులు రాణి, సుప్రజ, శ్రీకాంత్, సత్యనారాయణ, వినయ్, శ్రీలత పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పది మంది ఐపీఎస్‌ల బదిలీ

## జనగామ అడిషనల్ ఎస్పీగా చేతన్ నితిన్




**హైదరాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణలో పది మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ డీజీపీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉట్నూరు అదనపు ఎస్పీగా కాజల్, దేవరకొండ అదనపు ఎస్పీగా మౌనిక, భువనగిరి అడిషనల్ ఎస్పీగా రాహుల్‌రెడ్డి, ఆసిఫాబాద్ అడిషనల్ ఎస్పీగా చిత్తరంజన్, కామారెడ్డి అడిషనల్ ఎస్పీగా బొక్కా చైతన్య, జనగామ అడిషనల్ ఎస్పీగా చేతన్ నితిన్, భద్రాచలం అడిషనల్ ఎస్పీగా విక్రాంత్‌కుమార్, కరీంనగర్ రూరల్ అడిషనల్ ఎస్పీగా శుభమ్ ప్రకాష్, నిర్మల్ అడిషనల్ ఎస్పీగా రాజేష్ మీనా, డీజీపీ కార్యాలయానికి అంకిత్‌కుమార్ అటాచ్ చేస్తూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

Local News



## సంక్రాంతికే రైతు భరోసా : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**మహబూబ్ నగర్ , మన చౌరాస్తా : సంక్రాంగికి రైతు భరోసా ఇవ్వనున్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్కమార్క పేర్కొన్నారు.** మంత్రి వర్గం సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు డిప్యూటీ సీఎంతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు తీర్మాణం చేశారు. విధివిధానాలు కోసం అత్యవసరంగా సమావేశమైన రైతు భరోసా మంత్రివర్గం సబ్ కమిటీ భేటీ అయింది. పూర్తి స్థాయిలో ఎలా అమలు చేయాలనే విషయంపై మంత్రులు చర్చించారు. మరోసారి సమావేశం కావాలని నిర్ణయం చేసుకున్నారు.



## శతజయంతికి తరలిన నాయకులు

**చేర్యాల, మన చౌరాస్తా :** వందేళ్లు సుదీర్ఘమైన పోరాటాలు చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కుతుందని స్వాతంత్రం వచ్చిన తర్వాత పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించిన ఘనత సీపీఐ పార్టీ దేనని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సిపిఐ 100 వసంతాల వేడుకల సందర్భంగా నల్లగొండ లోని ఎన్జీ కళాశాల మైదానంలో సోమవారం నిర్వహించిన బహిరంగ సభకు చేర్యాల మండలం నుంచి సిపిఐ పార్టీ శ్రేణులు వాహనాలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అందె అశోక్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో సిపిఐ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, కార్మిక సమస్యల పరిష్కారంలో సిపిఐ అనేక పోరాటాలు చేసిందని అన్నారు. ఈ బహిరంగ సభ లో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటామని, పార్టీని మరింత బలోపేతం చేసుకునే విధంగా, పోరాట కార్యచరణను రూపొందించుకుంటామని అన్నారు. తరలి వెళ్లిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల మోహన్, డివిజన్ నాయకులు కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, గజ్జల సురేందర్, ఆరుట్ల లింగం, మల్లిగారి నరసింహులు, కొమ్ముల విజయ, కొత్త మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన ఎస్ఎస్ఏ ఉద్యోగులు

**జనగామ , మన చౌరాస్తా :** సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన కార్యక్రమాలు 21 వ రోజుకు చేరిన సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 200 మంది మహిళ ఉద్యోగుల తో పాటు 50 బోనాలు నెత్తిన ఎత్తుకొని నిరసన తెలియజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల జనగామ జిల్లా అధ్యక్షుడు తాడూరు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా ప్రభుత్వం వారి డిమాండ్లను నెరవేర్చే దిశగా బోనాలను ఎత్తుకొని నిరసన తెలియజేసి కలెక్టర్ కార్యాలయం నుండి బస్టాండ్ చౌరస్తా మీదుగా డప్పు చప్పులతో, విచిత్ర వేషధారణతో, పోతరాజుల నృత్యాలతో నిరసన తెలిపారు. బతుకమ్మ కుంటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గత సంవత్సరం హనుమకొండలో నిరవధిక సమ్మెకు మద్దతు తెలియజేసిన పీసీసీ అధ్యక్షుడి హోదాలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలగాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దయాకర్ గౌడ్,



జిల్లా బాధ్యులు గోరంట్ల యాదగిరి,బక్కం రాజకుమార్,రొయ్యల రాజు,హరి ప్రసాద్, వెంకటేశ్వర్లు,రమేష్, మహాలక్ష్మి, ప్రశాంతి, నీరజ,రాణి, సుకన్య, పుష్పలత,శోభ, అన్నపూర్ణ,రమ్య మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**కొమరవెల్లి, మన చౌరాస్తా :** కొమరవెల్లి మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బండ కింది ఐలవ్వ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని గుర్తించి మృతురాలి కుమారులకు బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ యువ నేత బొంగు రాజేందర్ రెడ్డి 50 కేజీల బియ్యం, రూ. 5000 ఆర్థిక సాయం చేశారు. ఆపదలో ఉన్న వారికి నా వంతు సాయం చేస్తానని తెలిపారు. ఆయన వెంట కొమరవెల్లి గౌడ సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు బత్తిని యాదగిరి గౌడ్, దొడ్ల విష్ణుమూర్తి గౌడ్, అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి శివలింగ రమేష్ గౌడ్, కోశాధికారి బత్తిని శివయ్య గౌడ్, యూత్ అధ్యక్షులు కొయ్యడ నరేష్ గౌడ్, మాట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## సత్తా చాటిన ఎస్ఎస్పీవీ

**దేవరుప్పుల , మన చౌరాస్తా :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ కేటగిరీలలో నిర్వహించినటువంటి చెస్ ఛాంపియన్ షిప్ లో భాగంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రథమ, ద్వితీయ , తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. వీటిలో అండర్ 7 బాలుర విభాగంలో మూడో తరగతి విద్యార్థి బి. ఆరుష్నాద్తృతీయ స్థానం, అండర్ 9 బాలికల విభాగంలో జీ.చిన్మయి ద్వితీయ స్థానం, వీ.రిషిక తృతీయ స్థానం, అండర్ 11 బాలికల విభాగంలో టి.త్రివేణి ప్రథమ స్థానం, బి.శ్రీజ ద్వితీయ స్థానం, అదేవిధంగా అండర్ 13 బాలుర విభాగంలో టి. కళ్యాణ్ప్రథమ స్థానం, కె.ఉజ్వల్ ద్వితీయ స్థానం, ఎం సాయి తేజ తృతీయ స్థానం పొందినందుకు గాను పాఠశాల కరస్పాండెంట్ తోటకూర కృష్ణ గెలుపొందిన విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తోటకూరి స్వప్న, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి.రవికుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎంజీఎంలో డిప్యూటీ డీఎంహెచ్వో తనిఖీలు

**వరంగల్ , మన చౌరాస్తా :** వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ ఆర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీ పీ యూనిట్)ను వర్ధన్నపేట డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.మోహన్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ సింగ్ మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా ఆల్ నేషనల్ ప్రోగ్రామ్స్ 100శాతం టార్గెట్ రీచ్ కావాలని , సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జ్వరాల పట్ల ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నర్మద, ఏఎన్ఎం సులోచన, రామ రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు

మన చౌరాస్తా
31.12.2024 మంగళవారం



# ‘కన్నప్ప’లో

# క్రేజీ బ్యూటీ..

**సినిమా, మన చౌరాస్తా :** మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం కన్నప్ప. మహా భారతం సీరియల్ ఫేమ్, ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కన్నప్ప సినిమాను నిర్మిస్తున్నారు. ఇందులో ప్రభాస్ శివుడిగా కనిపించనుండడంతో ఈ మూవీపై అంచనాలు భారీగాన ఉన్నాయి. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్, నయన తార, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా (విష్ణు కూతుళ్లు) ఇలా భారీ తారగణం ఈ సినిమాలో ఉండనుంది. ఇప్పటికే వీరికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లతో పాటు పాత్రల పేర్లను రివీల్ చేశారు మేకర్స్. తాజాగా ఈ మూవీ హీరోయిన్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది కన్నప్ప చిత్ర బృందం. ఇందులో కోలీవుడ్ బ్యూటీ ప్రీతి ముకుందన్ హీరోయిన్ గా నటిస్తోంది. నెమలి అనే రాజకుమార్తె పాత్రలో ఆమె కనిపించనుంది. కన్నప్ప సినిమాలో ప్రీతి ముకుందన్ పాత్రకు సంబంధించి రిలీజైన పోస్టర్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ప్రీతి చాలా అందంగా కనిపిస్తోంది. తమిళనాడులోని తిరుచిరాపల్లికి చెందిన ప్రీతి ముకుందన్ శ్రీ విష్ణు నటించిన ఓం భీమ్ బుష్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైంది. ఈ మూవీలో ఆమె జలజ అనే పాత్రలో ఆకట్టుకుంది. అలాగే ఒక తమిళ సినిమాలోనూ తళుక్కుమంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి తెలుగు ఆడియెన్స్ ను పలకరించేందుకు రెడీ అయ్యిందీ అందాల తార.



# Varsha
## Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును..

వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**

**9676 400 812**

